
7310

శ్రీ

# రాగశ్రీ గీతాంజలి



NR44
35.P08
7310

ఆర్.వి. శ్రీరాములు

తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి

శ్రీ

# రాగశ్రీ గీతాంజలి

రచయిత

**ఆర్.వి. శ్రీరాములు**

ప్రచురణ

**కార్యనిర్వహణాధికారి,**

**తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.**

**RAGASREE GEETHANJALI (Telugu)**

*by*

R.V.SREERAMULU

T.T.D Religious Publications Series No 768

© All Rights Reserved

Second Edition
TTD First Print } 2008

Copies 2000

SRI VEN... CENTRAL
LIB... ARCH CENTRE
ACC 73110..........
DAT...
TIRUPATI.

*Published by*

K V Ramanachary, I A S ,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati

NR44
25

*Printed at*

Tirumala Tirupati Devasthanams Press,
Tirupati -517 083

# రసరమ్యం

భగవద్ధ్యాన, గాన, భజనంలో ఆర్ద్రీభూతంగా హృదయం స్పందించడమే ఏకాగ్రతకు ఆనందానికి మూలం. అదే భగవద్రతి అని ప్రాచీనుల సిద్ధాంతం. ఇది భక్తికి, భక్తి యొక్క ఉత్పత్తికి మూలం. ఈ భక్తి కలగడానికి స్మరణ, ధ్యానాలకంటే రాగ, తాళ, లయాన్వితాలైన గానాలు గాని, భజనలు గాని, కీర్తనలు గాని ప్రాధాన్యత వహిస్తాయి. అలాంటి భజన సమూహంలో కూర్చుని భక్త సమూహాన్ని అనుసరిస్తూ భజన చేసేవారికి కలిగే ఆనందాన్ని బట్టి ఇది స్పష్టమౌతూ వుంటుంది.

ఆనందదాయకమైన భక్తిగీతాలను శ్రీ ఆర్.వి.శ్రీరాములు చక్కగా రచించి భక్తలోకానికి అందించారు. మూర్తి ఏదైనా అందులో ఉండే భక్తిసూత్రం ఒక్కటే కాబట్టి మూర్తి భేదాన్ని పాటించక దేవతామూర్తులన్నిటినీ కలుపుకుని సాహిత్యస్ఫోరకమైన భక్తి గీతాలను ఆయన రచించారు.

గుడులే సాంస్కృతిక బడులుగా మారిన నేపథ్యం మన గ్రామాలది భజనలే భక్తికి పరాకాష్ఠగా భావించిన నాగరికత మనది. 'ఊరికో దేవత - ఇంటికో ఇలవేల్పు' మన భక్తి సాధనలో భాగాలయ్యాయి. కనుక సూక్ష్మంలో మోక్షం సిద్ధింపజేసే ఈ భజన గీతాలను, దేవతా కీర్తనలను అత్యంత భక్తి ప్రపూరితంగా రసరమ్యంగా రచించారు శ్రీరాములుగారు.

హైందవ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని విశ్వవ్యాప్తం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం ఆ ప్రయత్నంలో భాగంగా అనేక ధార్మిక గ్రంథాలను ముద్రించింది. ఆ పరంపరలోనే వెలువడిన ఈ **రాగశ్రీ గీతాంజలి** కూడా భక్తులను, సంకీర్తనా ప్రియులను అలరిస్తుందని, అలరించాలని మా ఆకాంక్ష.

(భూమన కరుణాకర రెడ్డి)
అధ్యక్షులు,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

# ముందుమాట

భగవంతుని ఆరాధించి తరించుటకు నవవిధములైన భక్తిమార్గాల్లో సంకీర్తన మార్గం ఒకటి. ఈ మార్గాన్ని అనుసరించిన కవులు భగవంతుని జన్మకర్మగుణ చేష్టితాలను రసరమ్యంగా పద్యగద్యగేయాది వివిధ సాహిత్య ప్రక్రియల్లో వెలయించి పరితల్లో భక్తిని ఉజ్జీవింపజేశారు. కడప వాస్తవ్యులు శ్రీ ఆర్.వి.శ్రీరాములు గారి **"రాగశ్రీ గీతాంజలి"** భగవద్భక్తి భరితమైన గేయ సంపుటి.

ఈ పుస్తకంలోని పాటలు గణపతి, సరస్వతి, శ్రీరాముడు, ఆంజనేయుడు, శ్రీమహావిష్ణువు, పరమ శివుడు, శ్రీమహాలక్ష్మి - ఇలా ఆయా దేవతలను అధికరించి రచించినవి

రాగతాళములు నిర్దేశించి శ్రీరాములుగారు సులభసుందర పదాలతో ఈ కృతి రచన సాగించారు.

**"ఏడుకొండల దేవుడే! కంద్లార జాతమునేడే!**
**ఏకాంతయవతారుడే! కరుణించి కాపాడువాడే!**

**చింతలన్నీ దీర్చి - సుఖజీవనము గూర్చి**
**వంతలన్నీ మార్చి - వరమిచ్చువాడే!**
**పంతముల పరిభవము- అంతరింపగ జేసి**
**అంతకంతకు హాయి - కలిగించువాడే"**

అంటూ శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని గూర్చి పలుచరణాలలో వీరు వెలయించిన ఈ పాట ఈ గేయసంపుటికే మకుటాయమానం. శ్రీరాములుగారి ఈ ఆధ్యాత్మిక గేయసంపుటిని తిరుమల తిరుపతి దేవస్థానం స్వీయప్రచురణగా స్వీకరించి ప్రచురిస్తున్నది. భజనమండలులు ఈ చిరు పుస్తకాన్ని స్వాగతించి సద్వినియోగం చేసుకోగలవని మా ఆకాంక్ష; విశ్వాసం.

(సంతకం)
**(కె.వి.రమణాచారి)**
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.



## దేవగాంధారి రాగం - జంపె తాళం

శ్రీ దివ్య తిరుపతి - వేంకటాచలపతి !
చిన్మూర్తి! నినుజేర - నను బ్రోవ వేడితి ॥శ్రీ॥

శివకేశవానంద - శరణం శ్రీ గోవింద !
భవబంధ నిర్బంధ - రాహిత్యమును బొంద ॥శ్రీ॥

చిత్తంబులో నిన్ను - నిలిపి నీలో నిలిచి !
చింతనంబున మునిగి - అంతునందు లయించి ॥శ్రీ॥

జీవేశ్వరానంత । స్వస్వరూపము నొంద !
దీవించు రాగ శ్రీ - గురు సచ్చిదానంద ॥శ్రీ॥

# ముందుమాట

భగవంతుని ఆరాధించి తరించుటకు నవవిధములైన భక్తిమార్గాల్లో సంకీర్తన మార్గం ఒకటి. ఈ మార్గాన్ని అనుసరించిన కవులు భగవంతుని జన్మకర్మగుణ చేష్టితాలను రసరమ్యంగా పద్యగద్యగేయాది వివిధ సాహిత్య ప్రక్రియల్లో వెలయించి పఠితల్లో భక్తిని ఉజ్జీవింపజేశారు. కడప వాస్తవ్యులు శ్రీ ఆర్.వి.శ్రీరాములు గారి **"రాగశ్రీ గీతాంజలి"** భగవద్భక్తి భరితమైన గేయ సంపుటి.

ఈ పుస్తకంలోని పాటలు గణపతి, సరస్వతి, శ్రీరాముడు, ఆంజనేయుడు, శ్రీమహావిష్ణువు, పరమ శివుడు, శ్రీమహాలక్ష్మి - ఇలా ఆయా దేవతలను అధికరించి రచించినవి.

రాగతాళములు నిర్దేశించి శ్రీరాములుగారు సులభసుందర పదాలతో ఈ కృతి రచన సాగించారు.

**"ఏడుకొండల దేవుడే! కండ్లార జాతమునేడే!**
**ఏకాంతయవతారుడే! కరుణించి కాపాడువాడే!**

**చింతలన్నీ దీర్చి - సుఖజీవనము గూర్చి**
**వంతలన్నీ మార్చి - వరమిచ్చువాడే!**
**పంతముల పరిభవము- అంతరింపగ జేసి**
**అంతకంతకు హాయి - కలిగించువాడే"**

అంటూ శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని గూర్చి పలుచరణాలలో వీరు వెలయించిన ఈ పాట ఈ గేయసంపుటికే మకుటాయమానం. శ్రీరాములుగారి ఈ ఆధ్యాత్మిక గేయసంపుటిని తిరుమల తిరుపతి దేవస్థానం స్వీయప్రచురణగా స్వీకరించి ప్రచురిస్తున్నది. భజనమండలులు ఈ చిరు పుస్తకాన్ని స్వాగతించి సద్వినియోగం చేసుకోగలవని మా ఆకాంక్ష; విశ్వాసం.

**(కె.వి.రమణాచారి)**
కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.



## దేవగాంధారి రాగం - ఝంపె తాళం

శ్రీ దివ్య తిరుపతి - వేంకటాచలపతి !
చిన్మూర్తి! నినుజేర - నను బ్రోవ వేడితి ॥శ్రీ॥

శివకేశవానంద - శరణం శ్రీ గోవింద !
భవబంధ నిర్బంధ - రాహిత్యమును బొంద ॥శ్రీ॥

చిత్తంబులో నిన్ను - నిలిపి నీలో నిలిచి !
చింతనంబున మునిగి - అంతునందు లయించి ॥శ్రీ॥

జీవేశ్వరానంత । స్వస్వరూపము నొంద !
దీవించు రాగ శ్రీ - గురు సచ్చిదానంద ॥శ్రీ॥

లోకావలోకన – బహుసంసారా!!
రాగశ్రీవరా! ని – రాధారా! ॥ శ్రీ॥

* * *

కానడ రాగము - ఆదితాళము

వందే విష్ణుం! లక్ష్మీకాంతం!
భవభయహర గో – విందభజేహం! ॥వం॥

వసుధైక ప్రజా – ప్రభుత్వపాలం!
సార్వభౌమశ్రీ – రామచంద్రం! ॥వం॥

భగవద్గీతా – బోధాచార్యం
ప్రేమావతార – జగద్గురు కృష్ణం! ॥వం॥

భక్తవత్సలం – భాగ్యదాయకం!
రాగశ్రీనుతం – వేంకటేశ్వరం! ॥వం॥

* * *

షణ్ముఖప్రియ రాగము - ఆదితాళము

శ్రీ వరలక్ష్మీదేవీ నమామి!
బ్రోవవె జననీ – కరుణాభరణి ॥ శ్రీ॥

చిన్మయలీలా – తన్మయత్వమున
నిలిచినచోటనె – నిలువకు తల్లీ ॥ శ్రీ॥

సహకారంబున – సమష్టి బలమున
సహజీవన స్వా – తంత్ర్యము నిలువగ
శాంతి నెలకొనగ – సంచరింపుమా
రాగశ్రీ మొరల – పాటించు తల్లీ ॥ శ్రీ॥

* * *

### గంభీరనాట రాగము - ఆదితాళము

గౌరీ! శుభంకరీ! శివ
సకలభువనధారీ! విహారీ! ॥ గౌ ॥

త్రిపురసుందరీ! భక్తవశంకరి!
పతితహారి! అభయకారి! దయకరి! ॥ గౌ ॥

చంద్రకళాధరి! వైష్ణవ బలభరి!
రాగశ్రీ విచారి పాహి! ఈశ్వరి ॥ గౌ ॥

* * *

### మాల్‌గౌస్ రాగము - ఆదితాళము

ఉమామహేశ్వర – బ్రోవరా
నమో! శుభంకర – చంద్రశేఖర ॥ ఉ ॥

ప్రమాణముగ నీ – సమాను లెవరే?
భక్తవశంకర! భోలాశంకర! ॥ ఉ ॥

విశ్వధర్మక్రమ – త విధి భయంకర
విలయతాండవ – నటరాజేశ్వర
వీరావేశ స్వ – తంత్రవిహారా!
వినుత రాగశ్రీ – శివగంగాధర! ॥ ఉ ॥

* * *

### కల్యాణి రాగము - ఆదితాళము

శ్రీవైకుంఠం – తిరుమలక్షేత్రం
శివకేశవ గో – వింద భజేహం ॥ శ్రీ ॥

శ్యామసుందర – నామధారణం
వైష్ణవబల గో – విందభజేహం ॥ శ్రీ ॥

యుగావతరణం – భక్తవత్సలం
ఏకోహరి గో – విందభజేహం ॥ శ్రీ ॥

వేంకటేశ్వరం – రాగశ్రీనుతం
భాగ్యోదయ గో – విందభజేహం ॥ శ్రీ॥

చక్రవాకం రాగము - రూపకతాళము

బ్రోతువనుచు – నమ్ముకొంటి
చింతబాసి – యుంటినన్ను ॥ బ్రో॥

చేతనేది కాదటంచు – (నా) చేతులెత్తి మ్రొక్కుచుంటి
కోతకడుపు సైపజాల – రోతబ్రతుకు నడుపజాల
ఘాతుకములు చేయజాల – జాతకమును మార్పజాల ॥ బ్రో॥

ఏతరుణము – లోనైనను
రాగశ్రీనుత శ్రీనివాస ॥ బ్రో॥

* * *

సామ రాగము - ఆదితాళము

భక్తిప్రతిష్ఠకు – శక్తి నొసంగే
భారము నీదే – వేంకటేశ్వరా ॥ భ॥

భాగ్యమొసంగే – భగవంతుడవే
పాదాబ్జంబుల – నమ్మిన భక్తుల ॥ భ॥

భరమంతయు భువి – సిరి సంపదకే
దొరతనమంతట – దాని పెత్తనమె
సరిసమ సంపద – కొరతలు దీర్పగ
గురుతరబాధ్యత – ప్రజలు వహింపగ
భారతదేశ, ప్ర – జాపరిపాలన
రక్షణనీదే – రాగశ్రీవినుత ॥ భ॥

* * *

### ఆరభి రాగము - ఆదితాళము

రారా భజింప – శ్రీరామచంద్రుని
తారకమెఱుంగ – దలంతువేని ॥రా॥

రామరాజ్యసహ – జీవనుండవై
రాజయోగ సామ్రా – జ్యము నేలగ ॥రా॥

రణగుణమతులను – రిక్తుల జేసెడి
రక్షణశక్తికి – శిక్షణయోగము
రామభక్తిచే – మహాత్మగాంధీ
రాదీసెను మన – స్వతంత్రరాజ్యము ॥రా॥

రాజ్యము మనకై – భారము మనపై
రాజ్యము మారిన – తేజ్యము మనపై
రాజకీయ రా – రాజు రాముడే,
రాగశ్రీహృదయ – కోదండరాముని ॥రా॥

* * *

### ధన్యాసి రాగము - ఆదితాళము

కోరిన ఫల మందబోదు
కోరనేల? రామ, నిన్ను ॥కో॥

కోటిజన్మ – కర్మఫలము
దాట నిదే – తీరబోదు ॥కో॥

కోర్కెలేక – పనులుజేయు
కోర్కెదీర్ప – గోరుచుందు
కోర్కెలన్ని – యునీపాలు
రాగశ్రీనుత – భజన చాలు ॥కో॥

* * *

### దేవగాంధారి రాగము - ఆదితాళము

ఏదోమూలము - గలదే! సదా
ఆదానికే నా - నమామి ॥ ఏ ॥

ఏదారి గానక - విధికృతబంధము
నే దాటలేనని - వాదంబు మానితి ॥ ఏ ॥

ఏదియు లేనిది - నాచేకానిది
ఎటులగుచున్నది? తరుగుచునున్నది
ఆధారమైనది - రాగశ్రీగన్నది,
ఆడింపుచున్నది - నిండుగ నున్నది ॥ ఏ ॥

* * *

### కేదారగౌళ రాగము - ఆదితాళము

అన్నిటి మూలము - నీవని నమ్మితి
అభయము నీవే! - శ్రీరామా! ॥ అ ॥

అన్నియు నీలో - అన్నిట నీవే
నీవులేనిదే - లేదేదియురా ॥ అ ॥

అనుక్షణ మార్పుల - కతీతమగు నీ
ఆదర్శజీవిత - సంసారమార్గము
అనుసరించు ఏ - ప్రాణికైన, ఆ
నంద ప్రదంబగు - రాగశ్రీనుత ॥ అ ॥

* * *

### తోడి రాగము - ఆదితాళము

కన్నవాడే ధన్యుడురా!
నిన్ను తనలో - సర్వములో ॥ క ॥

నిన్ను తనుగా - తన్నునినుగా
ఎన్నగ నిలిచే - నిలకడలో నిను ॥ క ॥

ఉన్నదున్నదను - దానికి 'రామా'
యన్న పేరిడిరి - మున్ను మహాత్ములు
సన్నుతనామా! తారకనామా!
రాగశ్రీనుతా!! నంద, భజన నిను ॥క॥

* * *

మలయమారుత రాగము - ఆదితాళము

ఎదుట నిల్చియుంటివి, నా
కేమి కొదువలేదు, రమణ! ॥ఎ॥

ఏకాంతావతార! నీ
అభయహస్తమును జూపుచు ॥ఎ॥

నుదుటివ్రాత - నెంచనైతి
విధిపోకడ - గాంచుచుంటి
పదభక్తిని - సాక్షినైతి
రాగశ్రీనుత - వేంకటేశ్వర ॥ఎ॥

* * *

కానడ రాగము - ఆదితాళము

వేరు సద్గతి లేదే జగతి
కోరిభజించితిరా! ॥వే॥

వేంకటరమణా! సంకటహరణా
నిన్నే నమ్మితి - వేడితిరా! ॥వే॥

మారుచుండు సుఖ - దుఃఖానుభవము
తీరుచుండ, గన - అమితానందము
సారమెందులో - లేదని గంటిని
చేరదీయుమో - రాగశ్రీరమణ! ॥వే॥

* * *

### అఠాణా రాగము - జంపెతాళము

ధన్యోస్మి శ్రీరమణమూర్తీ!
నీపాదభక్తి జీవన్ముక్తి ॥ ధ ॥

ధగధగంబులకాంతి – మెరసె నీ కిరీటము
నిగనిగంబుల వెల్గె – నీ నామధారణము
గగన బంగారంపు – గోపురాంతరమందు
దర్శనంబొసగితివి – భక్తచింతన కీర్తి ॥ ధ ॥

ధర్మమొక పాతికయె – కలికాల నీ లీల
ధనమే ప్రధానమై – ధర్మంబులేదాయె
ధర్మస్థాపన చక్ర – కోదండముల వదలి
ధర నిల్చియున్నావు – భోగ నిశ్చలమూర్తి ॥ ధ ॥

కులమతంబుల భేదకలికల్పనల నెంచు
మలిన భ్రాంతుల తలల – నీలాల నర్పింప
గోవింద! నీ కృపకు – పాత్రులై మనగలరు
రాగశ్రీ సన్నుతా! శ్రీ కలికిమూర్తీ ॥ ధ ॥

* * *

### దేశీ రాగము - జంపెతాళము

భజియించరా! భారతీయా!
నిజమార్గదర్శిరా ॥ భ ॥

భక్తిశ్రద్ధలతోటి – గీతాలు నేర్చుకొని
భక్తబృందముజేరి – రాగ లయలను గలసి ॥ భ ॥

విగ్రహంబును జూచి – విశ్వరూపముగాంచి
ఆగ్రహాదులమరచి – నిగ్రహంబును గల్గి ॥ భ ॥

స్వానుభవసాక్షివై – నిష్కామదీక్షమై
రాగశ్రీ దేశీయ – వారసత్వము నెంచి ॥ భ ॥

* * *

### రీతిగౌళ రాగము - రూపకతాళము

మౌనమింక చాలింపుము
మరపు తగదురా! రమణ! ||మౌ|

మానకెపుడు నిన్భజించు
భక్తుల మొర - లాలింపుము ||మౌ||

ధ్యానపరులు - నిర్దోషులు
త్యాగధనులు - నిష్కాములు ||మౌ||

జ్ఞానజీవులను బ్రోవుము
రాగశ్రీ యు - గావతరణ ||మౌ||

* * *

### మాండ్ రాగము - ఆదితాళము

వేంకటరమణా! వందితచరణా!!
సంకటహరణా! నారాయణా! ||వేం||

ఏకనిరంజన - భక్తాదరణా!
కరుణాభరణా - నారాయణా ||వేం||

పంకజలోచన - దీనుల దీవెన
అంకురపాలన - మానసదర్శన
యుగావతరణా! సకాలపోషణ!
రాగశ్రీకరుణ - నారాయణా ||వేం||

* * *

### రాగమాలిక - జంపె రాగము - చక్రవాకం రాగము

బంగారుగోపురము - లోవెలయు నాస్వామి!
సింగారములవెల్గు - ఏకాంతస్వామి ||బం||

భక్తవత్సల నిన్ను - భక్తితో భజియించు
భాగ్యముండిన చాలు - బంధములు నీ పాలు

శ్రీ వేంకటేశ్వరా! శిరసా నమామి ||బం||

* * *

భుక్తిలోటు తన - శక్తి హరించిన
ముక్తిఫలితమును - వ్యక్తి దలంచున
వ్యక్తపరచు నీ కృపాకటాక్షము
రాగశ్రీ రమణ - భక్తరక్షణా! ॥ భ ॥

* * *

నాదనామక్రియ రాగము - ఆదితాళము

వాడే భక్తుడు రా! రాముని
భక్తుడెముక్తుడురా!
వావివరుస, వి - వాహమైన ఒక
భార్యతోడి సం - సారము చేసే ॥ వా ॥

ఆలోచింపక - నిజంబు పల్కుచు
ఆడిన మాటను - తప్పక జరిపే ॥ వా ॥

సహజీవన సహ- కారసమష్టిని
శాంతి ప్రేమలను - స్థాపనజేసె ॥ వా ॥

రాగశ్రీ మాతృ - దేశావరణము
రామరాజ్యముగ - భాసిలజేసే ॥ వా ॥

* * *

కానడ రాగము - ఆదితాళము

శివకేశవా! దేవా!
మహానుభావా! దేవా ॥ శి ॥

భవము దాటగా - భక్తినిలువగా
ఒసగుము నావా - చూపుము త్రోవా ॥ శి ॥

అవసరంబులకు - అనుగ్రహింపుము
అనుభవంబులకు - అంతును దెలుపుము
భువన మోహనా! భుజంగశయనా!
రాగశ్రీనుత - వేంకటేశ్వరా! ॥ శి ॥

* * *

ఫీలు రాగము - ఏకతాళము

ఓ నామధారీ - ఓ చక్రధారీ!
భవభయహారీ - గోవిందో హరి ॥ ఓ ॥

కాలానుసారీ! లీలావతారీ!
యుగావతారీ! గోవిందో హరి ॥ ఓ ॥

భక్తాధారీ! గీతాచారీ!
ప్రబోధకారీ! గోవిందో హరి ॥ ఓ ॥

మాయాధారీ! ప్రేమవిహారీ!
రాగశ్రీధరీ! గోవిందో హరి ॥ ఓ ॥

* * *

('జిస్‌దేశ్ మె గంగాబహెతీ హై'లోని ఓ బసంతి పాటవలెః

మాయామాళవగౌళ రాగము - ఆటతాళము

ఓ యనంతా! శరణు శౌరీ!
లీలావతారి! చక్రధారీ! ॥ ఓ ॥

నాయుదంత మదెంత లేయని
ఊరకైతే ఏమనీ?
నమ్మి నిన్నే - కొలుచు నన్నే
దూరముంచే దేలనీ?
నాకు నెమ్మది నిమ్ము శౌరీ!
లీలావతారీ! చక్రధారి! ॥ ఓ ॥

భక్తకోటికి భాగ్యమొసగే
భావముంచే వాడవే!
భుక్తిలేకే! భజనజేసే,
భక్తునే బాధింతువే!
భరము నిలువగనిమ్ము శౌరి
లీలావతారి! చక్రధారీ! ॥ ఓ ॥

ధర్మమేదో, కర్మమేదో
మర్మబోధే మేలులే!
రాగశ్రీనుత బ్రోవు శౌరీ!
లీలావతారి! చక్రధారీ! ॥ ఓ ॥

* * *

మాండ్ - తాళము

ఏడుకొండల దేవుడే! కండ్లార జూతామునేడే!
ఏకాంతయవతారుడే! కరుణించి కాపాడువాడే ॥ ఏ ॥

చింతలన్నీదీర్చి – సుఖజీవనముగూర్చి
నంతలన్నీ మార్చి – వరమిచ్చువాడే!
పంతముల పరిభవము – అంతరింపగ జేసి
అంతకంతకుహాయి – కలిగించువాడే ॥ ఏ ॥

నాల్గుపదిలోకాల – నాటకంబులలోని
పాత్రధారులనెల్ల – నాడించువాడే
నవగ్రహ నాడులను – క్రమగతుల నడిపించి
ఇంటింటి గ్రహబాధ – సవరించువాడే ॥ ఏ ॥

ఆపదల మ్రొక్కులను – ఆలించిపాలింప
పసుపుముడుపులనెల్ల – మన్నించువాడే!
ఆర్తనాదమువెంట – అభయహస్తము నిచ్చి
పలుభీతి బాధలను – తొలగించువాడే! ॥ ఏ ॥

వల్లదప్పినవేళ – వాడుకొను ముడుపులకు
వడ్డికాసులు జేర్ప – ఒప్పుకొను వాడే!
వాయిదాలకు అసలు – ఫాయిదాలను జేర్చు
వంతుదప్పిన వాత – దగిలించు వాడే! ॥ ఏ ॥

కడపదేవుని గడప – గడపలో తొలిపూజ
రాయచోటీ బాట – రమ్మన్న వాడే!

గ్రామాలలో రామ - దేవాలయాలలో
గోవిందహారతుల - నియ్యమన్నాడే! ॥ఏ॥

ఇల్లుదాటి మనము - ఇల్లు చేరేవరకు
రహదారి కర్చులకు - ముడుపు నిచ్చాడే!
ఇల్లువాకిలి లేక - తల్లడిల్లే హితుల
సహకారమే మనకు - తోడనన్నాడే! ॥ఏ॥

ఏడుకొండలపైకి ఏడు చింతలగాలి
సోకనీయక మనల - తరలించువాడే!
ఎక్కుదిగుదొప్పులకు - చిక్కనీయక మనకు
ఉల్లాసముప్పొంగ - దీవించువాడే! ॥ఏ॥

కొండపైకీబాట - చెట్లుచేమలపాట
కనులకింపగు సొంపు - తొలికించినాడే!
ఎండతగలని నీడ - దీపకాంతుల వరుస
మనవెంట పయనింప - నియమించినాడే ॥ఏ॥

కారె జీపుమోటార్, సి - మెంట్‌రోడ్డుపై గానె
ఫ్రీస్పీడుతో డ్రైవు - చెయ్యమన్నాడే!

నేరుగా సన్నిధిని - చేరగా జోరుగా
స్వామి బస్ సర్వీసు - నడిపించినాడే ॥ఏ॥

నీలాలు దీయించి - స్నానతర్పణ జేయ
బంగారు కోనేరు - త్రవ్వించినాడే!
పూలుపండ్లు త్రిచూర్ణ - కాయకర్పూరములు
వడ్డీరూకల కొట్లు - పెట్టించినాడే! ॥ఏ॥

లింగభేదములేని - చిత్తశుద్ధిని గల్గి
ఏకభక్తిని మెలగు - మనసిచ్చువాడే!
భంగపాట్లను జార - చోరులను దప్పించు
అంగరక్షకులుండ - కట్టుగట్టాడే! ॥ఏ॥

భుక్తిలోటు తన - శక్తి హరించిన
ముక్తిఫలితమును - వ్యక్తి దలంచున
వ్యక్తపరచు నీ కృపాకటాక్షము
రాగశ్రీ రమణ - భక్తరక్షణా! ॥ భ ॥

* * *

నాదనామక్రియ రాగము - ఆదితాళము

వాడే భక్తుడు రా! రాముని
భక్తుడెముక్తుడురా!
వావివరుస, వి - వాహమైన ఒక
భార్యతోడి సం - సారము చేసే ॥ వా ॥

ఆలోచింపక - నిజంబు పల్కుచు
ఆడిన మాటను - తప్పక జరిపే ॥ వా ॥

సహజీవన సహ- కారసమష్టిని
శాంతి ప్రేమలను - స్థాపనజేసె ॥ వా ॥

రాగశ్రీ మాతృ - దేశావరణము
రామరాజ్యముగ - భాసిలజేసే ॥ వా ॥

* * *

కానడ రాగము - ఆదితాళము

శివకేశవా! దేవా!
మహానుభావా! దేవా ॥ శి ॥

భవము దాటగా - భక్తినిలువగా
ఒసగుము నావా - చూపుము త్రోవా ॥ శి ॥

అవసరంబులకు - అనుగ్రహింపుము
అనుభవంబులకు - అంతును దెలుపుము
భువన మోహనా! భుజంగశయనా!
రాగశ్రీనుత - వేంకటేశ్వరా! ॥ శి ॥

* * *

ఫీలు రాగము - ఏకతాళము

ఓ నామధారీ – ఓ చక్రధారీ!
భవభయహారీ – గోవిందో హరి ॥ ఓ ॥

కాలానుసారీ! లీలావతారీ!
యుగావతారీ! గోవిందో హరి ॥ ఓ ॥

భక్తాధారీ! గీతాచారీ!
ప్రబోధకారీ! గోవిందో హరి ॥ ఓ ॥

మాయాధారీ! ప్రేమవిహారీ!
రాగశ్రీధరీ! గోవిందో హరి ॥ ఓ ॥

* * *

('జిస్‌దేశ్ మె గంగాబహెతీ హై'లోని ఓ బసంతి పాటవలెః

మాయామాళవగౌళ రాగము - అటతాళము

ఓ యనంతా! శరణు శౌరీ!
లీలావతారి! చక్రధారీ! ॥ ఓ ॥

నాయుదంత మదెంత లేయని
ఊరకైతే ఏమనీ?
నమ్మి నిన్నే – కొలుచు నన్నే
దూరముంచే దేలనీ?
నాకు నెమ్మది నిమ్ము శౌరీ!
లీలావతారీ! చక్రధారి! ॥ ఓ ॥

భక్తకోటికి భాగ్యమొసగే
భావముంచే వాడవే!
భుక్తిలేకే! భజనజేసే,
భక్తునే బాధింతువే!
భరము నిలువగనిమ్ము శౌరీ
లీలావతారి! చక్రధారీ! ॥ ఓ ॥

ధర్మమేదో, కర్మమేదో
మర్మబోధే మేలులే!
రాగశ్రీనుత బ్రోవు శౌరీ!
లీలావతారి! చక్రధారీ! ॥ ఓ ॥

* * *

మాండ్ - తాళము

ఏడుకొండల దేవుడే! కండ్లార జూతామునేడే!
ఏకాంతయవతారుడే! కరుణించి కాపాడువాడే ॥ ఏ ॥

చింతలన్నీదీర్చి – సుఖజీవనముగూర్చి
నంతలన్నీ మార్చి – వరమిచ్చువాడే!
పంతముల పరిభవము – అంతరింపగ జేసి
అంతకంతకుహాయి – కలిగించువాడే ॥ ఏ ॥

నాల్గుపదిలోకాల – నాటకంబులలోని
పాత్రధారులనెల్ల – నాడించువాడే
నవగ్రహ నాడులను – క్రమగతుల నడిపించి
ఇంటింటి గ్రహబాధ – సవరించువాడే ॥ ఏ ॥

ఆపదలమ్రొక్కులను – ఆలించిపాలింప
పసుపుముడుపులనెల్ల – మన్నించువాడే!
ఆర్తనాదమువెంట – అభయహస్తము నిచ్చి
పలుభీతి బాధలను – తొలగించువాడే! ॥ ఏ ॥

వల్లదప్పినవేళ – వాడుకొను ముడుపులకు
వడ్డీకాసులు జేర్ప – ఒప్పుకొను వాడే!
వాయిదాలకు అసలు – ఫాయిదాలను జేర్చు
వంతుదప్పిన వాత – దగిలించు వాడే! ॥ ఏ ॥

కడపదేవుని గడప – గడపలో తొలిపూజ
రాయచోటీ బాట – రమ్మన్న వాడే!

గ్రామాలలో రామ - దేవాలయాలలో
గోవిందహారతుల - నియ్యమన్నాడే! ॥ఏ॥

ఇల్లుదాటి మనము - ఇల్లు చేరేవరకు
రహదారి కర్చులకు - ముదుపు నిచ్చాడే!
ఇల్లువాకిలి లేక - తల్లడిల్లే హితుల
సహకారమే మనకు - తోడనన్నాడే! ॥ఏ॥

ఏడుకొండలపైకి ఏడు చింతలగాలి
సోకనీయక మనల - తరలించువాడే!
ఎక్కుదిగుదొప్పులకు - చిక్కనీయక మనకు
ఉల్లాసముప్పొంగ - దీవించువాడే! ॥ఏ॥

కొండపైకీబాట - చెట్లుచేమలపాట
కనులకింపగు సొంపు - తొలికించినాడే!
ఎండతగలని నీడ - దీపకాంతుల వరుస
మనవెంట పయనింప - నియమించినాడే ॥ఏ॥

కారె జీపుమోటార్, సి - మెంట్‌రోడ్డుపై గానె
ఫ్రీస్పీడుతో డ్రైవు - చెయ్యమన్నాడే!

నేరుగా సన్నిధిని - చేరగా జోరుగా
స్వామి బస్ సర్వీసు - నడిపించినాడే ॥ఏ॥

నీలాలు దీయించి - స్నానతర్పణ జేయ
బంగారు కోనేరు - త్రవ్వించినాడే!
పూలుపండ్లు త్రిచూర్ణ - కాయకర్పూరములు
వద్దిరూకల కొట్లు - పెట్టించినాడే! ॥ఏ॥

లింగభేదములేని - చిత్తశుద్ధిని గల్గి
ఏకభక్తిని మెలగు - మనసిచ్చువాడే!
భంగపాట్లను జార - చోరులను దప్పించు
అంగరక్షకులుండ - కట్టుగట్టాడే! ॥ఏ॥

గోప్రాల కలశాలు – గోవింద పిలుపుతో
వేగరమ్మని మనల – నడిపించువాడే!
అవతారచరితంబు – అవలీల దెలియంగ
చిద్విలాసాదులను – చిత్రించినాడే! ॥ ఏ ॥

క్రమశిక్షలోనుండి – ప్ర – దక్షిణంబునుజేసి
చేతులారగ పూజ – చెయ్యుమనువాడే!
నిలువుదోపుల నీయ – ముడుపులను పడవేయ
వెలుపలనె కొప్పెరను – వేరుంచినాడే! ॥ ఏ ॥

బిరుసుదురుసులు మాని – వరుసలో నిలుచున్న
ధర్మదర్శనభాగ్య – మిచ్చేటివాడే!
శ్రీహరీ, హరనామ – ధారీ రమణమూర్తి
తన్మయానందంబు – నొందించువాడే! ॥ ఏ ॥

నవరత్న పచ్చరవ – వజ్రఖచిత కిరీట
మకరకుండలవై – జయంతి గలవాడే!
రమణీయ పీతాం – బరా, తులసి గాయత్రి
మహితవైష్ణవశక్తి – రంజిల్లువాడే! ॥ ఏ ॥

శంఖ చక్రముగదా – దండకమలముబట్టి
శాతికాంతిని దిశల – ప్రసరించువాడే!
ఆద్యంతమెవ్వరికి – అవంతనియ్యకే
సత్యధర్మములెపుడు – సాగించువాడె ॥ ఏ ॥

శ్రీదేవి భూదేవి – పద్మావతీ దేవి
నిత్యమంగళపూజ – లందేటివాడే
శ్రితజనములర్పించు – ముడుపురొక్కములెల్ల
విద్యకై, భక్తికై – వెచ్చించువాడే ॥ ఏ ॥

కల్యాణవైభవం – దినపచ్చతోరణం
కనకాభిషేకాల – ఆలయమువాడే!

సత్యవేదోక్తమం - త్రార్చనల సద్ఘోష
ప్రాభాతగీతాల - వినుచుండువాడే! ॥ ఏ ॥

గోగర్భ ఆకాశ - గంగ పాపవినాశ
కపిల తుంబురుతీర్థ - జలకములవాడే!
కొండక్రిందిగుడిని - పద్మావతీ దేవి
కడకేగి పూజింప - మెచ్చేటివాడే ॥ ఏ ॥

ఉచితవసతీ గదులు - శుచిధర్మసత్రాలు
ఫలహారశాలలను - పెట్టించినాడే!
ఉద్యానవనములూ - భక్తులకుభవనాలు
పలుపుష్పజాతులను - పోషించువాడే! ॥ ఏ ॥

గోవిందనామ సంకీర్తనారావములు
భాగవత హరికథలు - వినుచుండువాడే
కొండమూల్కొలపవన - పండువెన్నెలహాయి
పవళింపరోగాల - బాపేటివాడే ॥ ఏ ॥

ఉత్సవోల్లాసాలు - ఊరేగు వేడుకలు
దానాలు ధర్మాలు - చేయించు వాడే!
ఉత్తేజ బ్రహ్మోత్స - వానంద గోవింద
కోలాహలాలలో - మెఱిసేటివాడే ॥ ఏ ॥

అడుగడుగుదండాలు - బండబండకుపేర్లు
ఎడతెగని యాత్రికుల - రావించువాడే!
విడిది విశ్రాంతులకు - వీలైనచోట్లను
దృఢమైన అరుగులను - ఏర్పరచినాడే ॥ ఏ ॥

మేలు సింగారాల - మంగాపుర విశాల
మైదానచలువలో - విహరించువాడే
మెరుగు బంగారాల - క్రమాలంకారాల
ముత్తైదువులజూచి - మురిసేటివాడే ॥ ఏ ॥

SRI VENKATESWARA C... & RESEARCH CENTRE TIRUPATI.

అలమేలు మంగమ్మ – ఆలయంబున, నిత్య
కల్యాణములజూచి – హర్షించువాడే
అతివైభవముతోటి – వరునిచే తాళి తన
వధువు మెడకట్టించి – దీవించువాడే

పసుపుకుంకుమ గంధ – యాత్రపాత్రపటము
తులసి పేరులగొన్న – అందుండువాడే
పాదతీర్థములోన – తిరుపతీచూర్ణాల
నామధారణయందు – వెలుగొందువాడే ॥ ఏ ॥

క్షేత్రవరమహిమంబు – స్తోత్రకీర్తన కవిత
లల్లించిముద్రించి – ప్రకటించినాడే!
రేడియోమూలాన – సుప్రభాతము వెంట
భక్తకోటులనెల్ల – దర్శించువాడే ॥ ఏ ॥

వేంకటేశ్వర విశ్వ – విద్యాలయము నిల్పి
స్త్రీలకళాశాల – నెలకొల్పినాడే!
భక్తాదులర్పించు – భాగ్యసంపదనెల్ల
శ్రితజనులవృద్ధికే – అర్పించువాడే ॥ ఏ ॥

వేదపఠనము నెంచి – వైద్య గణిత కళా
శాలలను స్థాపించి – నడిపించువాడే
సంస్కృతము, సంగీత – సాహిత్య వాఙ్మయము
భరతనాట్యము, లలిత – కళవెల్గువాడే ॥ ఏ ॥

స్వామి వారమునాడు – మారుపళ్లెమువేసి
సంతర్పణముజేయ – భుజియించువాడే
శక్తివంచనలేక – భక్తిపూజలుజేయ
శాంతిసౌభాగ్యాలు – చేకూర్చువాడే ॥ ఏ ॥

శ్రీ రామ కృష్ణుడే! నిత్యావతారుడే
వెయ్యంగటేసుడే! నామాలవాడే

NR44
35 P08

మా రాగశ్రీ హృదయ - మందిర నివాసుడే!
వెనువెంటవరమిచ్చి - రక్షించువాడే ॥ ఏ ॥

* * *

### కమాజ్ రాగము - ఆదితాళము

రామా! శ్రీరామా!
సీతారామా! రఘురామా!
రాజలలామా! తారకనామా!
నామనసార - భజింతురామా! ॥ రా ॥

అనుదినమునీ - భజనచేయుటే
అందరికిని ఆ - నందమేగా!
అపరాధములను - మన్ననజేయుచు
ఆపదబాపుము - రఘురామా! ॥ రా ॥

దశరథరామా - దానవభీమా!
దయగని మమ్ముల - దరిజేర్చుమా!
తలపున నీవే! మునిజనమోహన!
దరిసెన మొసగుము - రాగశ్రీ రామా! ॥ రా ॥

* * *

N1K44
35808
SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH
TIRUPATI.
73110

T.T.D.Religious Publications Series No.768

Price Rs 5/-

---

ఆర్ వి శ్రీరాములు తన రచనను భగవంతున కర్పించి ధన్యత నందవలయునని సంపూర్ణ భక్తితో కలియుగ వైకుంఠమనబడు శ్రీశేషాచలమున నివసించు భక్తుల వాంఛలను సంపూర్ణముగ నొసంగు శ్రీ వేంకటేశ్వరస్వామి చరణ కమల సన్నిధానమునకు సమర్పించినాడు ఇహపర శ్రేయః ప్రదాయకుడగు శ్రీ వేంకటేశ్వరుని యనుగ్రహమున తాను పొందుటయే గాక సకల ప్రజలును తదనుగ్రహము లభింపవలయునని కీర్తించుట కనువుగ ఈ కీర్తనావళిని రచించి, దేశసేవ దైవసేవ కావించిన నిష్కల్మష భక్తియుక్తుడు అని నా భావము

**-జనమంచి వేంకట సుబ్రహ్మణ్య శర్మ**

*This '**Raga Sri Geethanjali**' is a combination of both devotion and patriotism and it is written by the author out of his mature experience in all walks-of-life*

**- S.Seetha Ramaiah**

*The present contribution of Sri Ramulu is a happy blending of the spiritual and temporal, and it is hoped it will open the eyes of many a humble citizens to the National demand for integrity and selfless devotion to humanity and preservation of ideal Democracy*

**-Y.V.Subbaiah**

***Excerpts from the three prefaces of the first edition in 1961.***

*Published by Sri K V Ramanachary, I A S , Executive Officer, Tirumala Tirupati anams, Tirupati and Printed at TTD Press, Tirupati -517 083*